
శ్యామ్యానా
మొటికో శ్యామ్
కథలు

# శ్యామ్‌యానా

## మెడికో శ్యామ్ కథలు

వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా
స్థాపితం 1994
అమెరికా తెలుగు సాహిత్య వేదిక

నలభై మూడవ ప్రచురణ

VANGURI FOUNDATION OF AMERICA, Inc
Houston, Texas

**SHYAAMYAANAA** *(Anthology of Short Stories)*
*by* ***Medico Shyam***

First Edition: July, 2010

ISBN : 1-892408-35-X

Library of Congress Control Number : 2010930454

VFA Publication # 43

© Author

Cover Design : CHANDRA

Published by :
• Vanguri Foundation of America
Dr. Chitten Raju Vanguri (President)
P O Box 1948
Stafford, TX 77497
Phone : 832 594 9054
E-mail : vangurifoundation@yahoo.com
• Vanguri Foundation of America
Vamsee Ramaraju (Managing Trustee)
Satya Sai Puram, Kuntloor Village, Hayatanagar (Mandal)
Hyderabad – 501 505
Phone : 98490 23852

For Copies in India :
Vanguri Foundation of America (Publisher)
Visalandhra Publishing House, Hyderabad and all other branches
Navodaya Book House, Kacheguda, Hyderabad

Designed & Produced by :
Rachana Entinti Patrika , Hyderabad - 500 044

Printed at :
Charitra Impresions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020

Pages : 194 :: Price : IN ₹ 100/-

For Copies in USA: Publisher

Tax Deductible Donation : US $ 25.00

U.S Federal Tax ID: 76-0444238



సాహిత్యాన్ని జీవితం కంటే

విలువైనదిగా భావించి జీవించిన

'నడిచిన పుస్తకం'

మా నాన్నగారు

**శ్రీ సి.ఎస్. శర్మ గారికి**

- శ్యామ్

# కృతజ్ఞతలు

ఎందరో ఎన్నోరకాలగా సహాయ సహకారాలు అందజేస్తే ఈ రచనలూ, ఈ పుస్తకమూ రూపొందేయి.

నా మిత్రులు శేషతల్పశాయి, డా.ప్రకాశ శాస్త్రి, సనారా వగైరాలు ప్రతులు తయారు చెయ్యడంలోనూ, కాపీలు చెయ్యడంలోను సహాయం చేసేరు.

శ్రీ భమిడిపాటి రామగోపాలం – ఇంకా చాలా చాలా మంది ప్రముఖులు నేనీ కథలని రాసిన కాలంలోనూ, తరవాతనూ ప్రోత్సహించేరు.

వీటిని ప్రచురించిన వివిధ వార మాస పత్రికల యాజమాన్యాలకీ, సంపాదకులకూ నా కృతజ్ఞతలు! వీట్లో కొన్నిటిని ప్రసారం చేసిన ఆకాశవాణి, విశాఖ – ఢిల్లీ కేంద్రాలకు కూడా!

వీటిని పుస్తకరూపంలో తేవడానికి ప్రత్యేక కృషిని చేసిన డా. ఏల్చూరి మురళీధర రావుగారికీ, ఆచార్య రామవరపు గణేశ్వరరావుగారికీ, శ్రీ కె.యస్.రావుగారికీ, డా.జె.బాపురెడ్డిగారికీ నా కృతజ్ఞతలు!

ముఖచిత్రాన్ని అందంగా చిత్రీకరించిన శ్రీ చంద్రగారికి నా కృతజ్ఞతలు!

మంచిమాటలు, ముందుమాటలూ రాసిన శ్రీ మునిపల్లె రాజుగారికీ, డా.చాగంటి తులసిగారికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు!

నా సాహితీయానానికి ఆఖరిమాటకి ముందుమాటకి ఆఖరిమాట –

వంగూరి ఫౌండేషనూ, ఇద్దరు రాజుగార్లు –

ఒకరు పెమ్మరాజువారు, వేరొకరు చిట్టెన్ రాజుగారు

మొట్టమొదట చిట్టచివర రెండు శేషతల్పాలు

ఇద్దరు శాయిలు

ఒకరు రాచకొండ శాయి – వేరొకరు 'రచన' శాయి

వీరి గురించి ఏమన్నా ఎంతన్నా అల్పమే!

వీరి ప్రయత్నం, ప్రయాస, కృషీ అనల్పమే!

వీరందరికీ నా కృతజ్ఞతలు!

– మెడికో శ్యామ్

## *From Vanguri Foundation of America…..*

We are pleased to present this publication *"Shyaam-yaanaa"* - An anthology of short stories by Dr. Chirravoori Shyam", a unique author well known to Telugu literary world as *"Medico Shyam"*. Some of these may not fit in the accepted form of a short story and may be "musings".

This is our 43rd publication since 1995. A complete list of our publications and a summary of our literary activities are given in the last pages of this book.

Please visit : www.vangurifoundation.org

and

our blog : vangurifoun dation.blogspot.com for updates.

Medico Shyam's writings were introduced to us by Sri

Sai Rachakonda last year, in one of our Sahithi Lokam monthly literary meetings called *"Nela Nelaa Telugu Vennela"* in Houston. He also requested if VFA would be interested in publishing his work in the form of a book. As the Telugu literary world knows for a long time, Medico Shyam has distinctly new genre of writing style, depth and uniquely creative thought process. Please join us in congratulating Medico Shyam for his long standing creativity and contribution to Telugu literature.

We sincerely thank Sri Munipalle Raju garu and Dr. Chaganti Tulasi garu for their thought provoking forewords and Sai Rachakonda for his personal input.

We thank Dr. J. Bapu Reddy garu and several others who were instrumental in initiating publication of this book sometime back. We sincerely appreciate the special efforts of '*Rachana*' Sai garu (Hyderabad) in the production and printing of this book.

We hope that this publication will be received well by the general reading public all over the world.

*- Pemmaraju Venugopala Rao*

*Hon. Editor*

June 15, 2010 *- Vanguri Chitten Raju*

Houston, Texas *President*

# ఒక సంవేదనా పరుడి ఆధ్యాత్మిక అశాంతి

సంక్లిష్టమైన తన నిరంతర అశాంతిని కప్పిపుచ్చేందుకు అనేక కధాకధన వ్యూహాలు కల్పించుకొన్నాడు.

తన ప్రవాస జీవితంలోని ఒంటరితనపు వ్యాకులతను సృజన శీలంగా మలచుకొన్నాడు.

భారమై పోతున్న స్వీయానుభూతుల, సహానుభూతుల అలజడి అలల ఆవిష్కారానికి సరికొత్త సంగీత రాగాలను సృష్టించుకొన్నాడు.

ఆ గాంధారం ఆత్మగతమైనది. ఆ రాగాలు జీవితంలోంచి పెల్లుబికినవి.

విదూషక వేషం వెనక విషాద తాత్విక విచారణ వున్నది.

తన ప్రసంగ చాతుర్యం ముసుగు తొలగించి చూస్తే ప్రాపంచిక రీతులపై నిశిత పరిశీలన గోచరిస్తుంది. (A poetic analysis of modern human society).

అంత్యాక్షరితో అల్లరి ఆటలు.

సర్రియలిజం సమాసాలతో సమాజ పోకడల మీద ఎర్రని చురకలు.

శబ్దాల సయ్యాటతో హరిదాసుని పరవశం.

వక్రోక్తిలోనూ యిదివరలో వినపడని వైభవం.

వ్యంగ్యానికి గూడా కొత్త సులోచనాలు.

ఉక్తి వై'చిత్రిక'ల్లో ఒక ఉన్నతి. ఒక సన్నుతి.

Bombast, Rhetoric, a Verbal music.

సూటి సంభాషణ వెనక మరో మైక్రో సంభాషణ.

ఛార్లీ చాప్లిన్‌ను చాలా ఆరాధించి వుంటాడు.

ఒక కంట కన్నీరు. ఒక కంట పన్నీరు.

అస్తిత్వవేదనా వుంది. ఆ కుటీరాన్ని పత్రహరితంతో దాచిపెట్టిన నైపుణ్యమూ వుంది.

శాబ్దికావరణ నుండి భావావరణకు, భావావరణ నుండి శాబ్దికావరణకు – వెన్నెల్లో

ఆడుకొనే ఆడపిల్లల తొక్కుడు బిళ్లల ప్రాసకీడ.

ఏమయి వుంటుంది. ఈ మెడికో శ్యామ్‌గారి అన్వేషణా గమ్యం?

అరుదైన – పరిపూర్ణ వ్యక్తిత్వానికా?

అంతకన్నా అరుదైన పరిపూర్ణ వ్యవస్థ కోసమా?

అతని ఆర్ద్ర భావనలన్నీ intensely personal.

Romantic? Idealist?

Congenital writer? Purposive writer?

అన్నీ అవును. ఏదీ కాదు.

నిజానికి ఈ రచయిత – ఆధునికాంతర యుగానికి చెందినవాడు. ఆషామాషీ కాదు.

కొద్దిపాటి ప్రయత్నం కావాలి – అతని అంతస్సీమను అర్థం చేసుకోవటానికి. అందుకే ఈ ఆహ్వానం!

✪ ✪ ✪

ఉపాధ్యాయులు, అధ్యాపకులు, మెడికల్ డాక్టర్లూ రచించే కథల్లో ఏదో ఒక విశిష్టత తప్పక వుంటుందని మా మిత్రుల చర్చల్లో – అనుకునేవాళ్లం.

మధురాంతకం రాజారాం, మునిమాణిక్యం నరసింహారావు, శ్రీపతి, ఇటీవలి పెద్దింటి అశోక్ కుమార్, కలువకొలను సదానంద యిత్యాది వుపాధ్యాయులు స్వంత ముద్ర వేసిన కథకులు.

తెలుగు కథకు భావుకతను, ఆధునికతను ఆభరణాలుగా చేసిన అధ్యాపకులు, స్కూళ్ల ఇన్స్పెక్టర్లు మరి కొందరు.

పద్మరాజు, పాశ్చాత్య రీతుల్తో "గాలివాన" (బిహేవిరిజం) "పడవ ప్రయాణం" (సైకో అనాలసిస్) లాంటి కథల్లో కొత్త పుంత వేసిన ఆధునిక యుగ పాంథుడు – అధ్యాపకుడే! ప్రబంధ, కావ్య, భావకవితా – భావుకతా వ్యామోహం నుండే గాక సౌందర్య వీక్షణం మరొకటున్నదని చాటిన అంధ్రా రసెల్ బుచ్చిబాబూ అధ్యాపకుడే! చలం, చింతాదీక్షితులు విద్యారంగంతో నిత్యానుబంధం వున్నవారే! ఆధునికాంతర వ్యక్తీకరణల్లో ఆనుపానులు కనిపెట్టిన మధురాంతకం నరేంద్ర వంటి యువ కథకులు విశ్వవిద్యాలయావరణలో వృత్తి ప్రవృత్తును జోడించిన డాక్టర్లే!

కాని మెడికల్ డాక్టర్లకు అంత తీరుబడి, అవకాశమూ వుండవు. అయినా సాహిత్య రాజబాటల్లో మైలురాళ్లను నాటి తమ ప్రతిభా వ్యుత్పత్తులతో కాల్పనిక సాహిత్య సృష్టిలో కాకలు తీరినవారూ వుండటమే ఆశ్చర్యం.

పాశ్చాత్యుల్లో పేరెన్నికగన్న సోమర్‌సెట్ మామ్ కొంచెం మాట నత్తి, Flat foot

ఆత్మన్యూనతాభావంతో తన అంతరలోకాల కలలకు స్వరూపమిచ్చిన ప్రసిద్ధుడు. Of Human Bondage నవలతోనూ, The Rain లాంటి అద్భుత కథలతోనూ – ఆంగ్ల సాహితీలోకాన్ని అల్లకల్లోలం చేసిన – ప్రాక్టీసు చేయని వైద్యుడు.

జాన్సన్ క్లబ్బుల్లో నిరంతరమూ న్యూనతకు గురిచేయబడిన గోల్డ్‌స్మిత్తూ, బ్రిటిష్ రొమాంటిక్ కవుల్లో అగ్రగణ్యుడు – జాన్ కీట్స్, రష్యన్ మాస్టర్ కథకుడు – ఆంటన్ చెహోవ్ – మెడికల్ సైన్సు పట్టభద్రులే!

తెలుగు భాషా పరిధిలోనూ – అంతటి ప్రభాత నక్షత్రాలు వెలుగుతున్నై

ఒకే ఒక నవల – “కాలాతీత వ్యక్తులు” – తన సమకాలీనులు కాగడాగా ఎత్తి చూపగల రచన చేసి కనుమరుగైన డాక్టర్ శ్రీదేవి, తన వృత్తినే అద్భుత కథావస్తువుగా మార్చి “హౌస్ సర్జన్”కు నీరాజనాలిచ్చిన డాక్టర్ కొమ్మూరి వేణుగోపాలరావు, పేషెంట్ కథలను పేటెంట్ చేసిన కాకినాడ ధన్వంతరి డా॥ ఆలూరి విజయలక్ష్మి, వాల్తేరు రైల్వే ప్లాట్‌ఫారం మీద క్షణిక పరిచయంతోనే నన్ను హాస్య నాటికను వ్రాయమని కోరిన డా॥తంబూ, అలోపతి చదివి, హోమియోతో ప్రేరణ పొంది, Accountsతో కూరుకు పోయిన – అద్భుత కథాశిల్పి డా॥ వి.చంద్రశేఖరరావు, కొద్దిపాటి కథలైనా విరజాజి పూలచెండుగా నిలిపిన ప్రవాసి డా॥ వివేకానందమూర్తి, ఇప్పుడీ రొమాంటిక్ మేధావి – డా॥ చిర్రావూరి శ్యామ్ (మెడికో శ్యాంగా ప్రసిద్ధి) – నేను చదివి మెచ్చిన నచ్చిన – డాక్టర్ కథకులు.

ఉత్తరాంధ్రలో విశాఖ జిల్లా చుట్టుపక్కల రెండొందల మందికి పైనే కథాప్రక్రియను చేపట్టిన రచయితలున్నారని భరాగో పాత అంచనా. కథల పుట్టిల్లయిన విజయనగరం – డా॥ శ్యామ్‌గారి ప్రప్రథమ కర్మభూమి.

నా విద్యార్థి దశలో అధరాపురపు పురుషోత్తమరావుగారనే పాత్రికేయుడు, సందర్భం వచ్చినప్పుడల్లా “ఆంధ్ర శబ్దానికి తారాబలం లేదురా. ప్రవాసం వెళితేనే మనవాళ్ల ప్రతిభ వెలికి వస్తుంది” – అంటుండేవారు.

చిర్రావూరి యజ్ఞేశ్వర చింతామణి – అలహాబాదులో స్థిరపడ్డారు. “లీడర్” ఇంగ్లీషు దినపత్రిక సంపాదకుడిగా దేశవిదేశాల్లో పేరు పొందారు. కోటంరాజు పున్నయ్యగారు కరాచిలో “సింద్ అబ్జర్వర్” సంపాదకుడిగా – ఆనాటి అఖండ భారతంలో మారు మ్రోగాడు. పండిత నెహ్రూ కుడి భుజంగా కోటంరాజు రామారావు, ఆంగ్లేయులకే ఆంగ్లం నేర్పిన యం. చలపతిరావుగారి నిశిత కలం సైనికుడి చేతిలో రైఫిల్‌గా రాణించింది.

మెడికల్ డాక్టర్లుగా సైన్యంలో అత్యున్నత పదవులకెదిగిన తెలుగు వైద్యులు అనేకమంది.

కాని సాహిత్య వనంలో తనదొక ప్రత్యేక పొదరిల్లుగా పెరిగిన డా॥ శ్యామ్‌గారి–

వాహిక శైలీ విన్యాసం. అది వచన కవిత కాదు. కవితా వచనం.

వైద్య కళాశాల విద్యార్థి దశనంతా స్మృతి శకలాలుగా కథల్లో అల్లుకు పోవటంలో పునరుక్తి దోషం వుండదు. హిందీ, తెలుగు సినిమాల్లోని మెలోడియస్ పాటల శృతి లయలు, వోడ్ హౌస్, ఆస్కార్ వైల్డ్ లాంటి ఆంగ్ల రచయితల సునిశిత కొటేషన్లు, ఘంటసాల, మన్నాడే, రఫీ వంటి వారి గాత్రాలు – సరదా సరదాగా ముచ్చటిస్తూనే – Social criticism and exploration of the inner world ను అత్యంత సుందరంగా, సుతారంగా అభివ్యక్తీకరించాడు.

"చెవులకు జూకాలు, లోకాలు, శృంగార బాకాలు" – అంటూ Pun Master గా మారినా, "ఆంధ్ర పుత్రిక నేడు వంటరాని వనిత" అని చురక వేస్తాడు.

పెళ్ళిచూపుల కథల్లో ఎంకీ నాయుడు బావ – ఆ మాటకొస్తే – పూజ్యులు చింతా దీక్షితులగారూ తటస్థపడతారు.

ఎంత ప్రేమ బంధపు పెళ్లిచూపయినా – డౌరీ హౌమచ్–తోనే ముహూర్త నిర్ణయం జరుగుతుందని కథను కొలిక్కి లాగడం కథకుడి కొంటెతనం కాదు. సమాజం మీద తన పరిశోధనా పత్రపు చివరి వాక్యం. హిపోక్రసీకి ఉదాహరణ.

మేధావుల్ని సృజించే మధ్యతరగతి మల్లగుల్లాలు మలుపులు తిరిగి, మెరుపులు మెరిసి, విశాఖ బీచిని దున్ని స్వప్నాల్లో సాక్షాత్కరించి – ఢిల్లీ నగరం చేరి – వెనక్కి తిరిగి చూడటమే ఒక సెంటిమెంటల్ జర్నీ.

కథ చిట్టచివరి మాట చదివిందాకా – అటూ యిటూ మసలనీయడు. ఎక్కడన్నా గైడీ మపాసాగానీ, కొసమెరుపుల అమెరికన్ మాంత్రికుడు – ఓహెన్రీగాని తటస్థపడినా ఆంధ్రా బిళ్లగోచీ ధోవతి, నెహ్రూ జుబ్బాతో మనల్ని గుర్తుపట్టనీయడు.

ఈ కథల్ని అతిగా విశ్లేషిస్తే పాఠకుడి రసాస్వాదనకు భంగం కలుగుతుందని నా విశ్వాసం.

కథకుల నుండి రచయితల నుండీ గట్టి హామీపత్రం కోరుతుంటారు – పోటీల్లో – ఆంధ్ర సంపాదకులు.

*ఇదుగో నా హామీ పత్రం :*

*"మొదటి పుట తెరచి చదవటం ప్రారంభిస్తే చివరి పుట దగ్గరే శ్వాస పీల్చుకునేది.*

*పుస్తకాల పేజీలు తిప్పేసి అయిందనిపించే నా తత్వానికి – యీ కథలు మేల్కొలుపులుగా మారాయి"*

మీరూ అంతే! చదువుతారు. నవ్వుకొంటారు. ఆనందిస్తారు. ఆలోచిస్తారు. శుభమ్!

**– మునిపల్లె రాజు**

# ఇంపుసొంపుల కథకుడు

వర్తులం. కేంద్రం జీవితం. పరిధి అనుభవం. కేంద్ర బిందువు నుండి పరిధి బిందువు ఎంతెంత దూరం పెరిగితే అంతంత పెరకువ. వర్తులం మహావర్తులం అవుతుంది. అనుభవ పరిధిలో బిందువులు వ్యష్టి సమిష్టిలు. ఆధారం కేంద్రమే. ఒక బిందువు నుండి రెండవ బిందువుకు, రెండవ బిందువు నుండి తిరిగి మరో బిందువుకు– గుడుగుడు గుంచం గుండారాగం. వ్యష్టి – సమిష్టి – సమిష్టి – వ్యష్టి – లేదూ ఈ బిందువు నుండి ఆ బిందువుకు ఆ బిందువు నుండి ఈ బిందువుకు గీత. ముందుకి – వెనక్కి. వెనక్కి – ముందుకి. గీత–పెద్దది–చిన్నది. Chord కార్డ్–జ్యా దానితో పరిధిలో ఛాపం (arc ఒ) – లఘు ఛాపం – గురు ఛాపం. జీవితపు కేంద్రంతో వ్యష్టి సమిష్టిల కార్డ్ (Chord)కి భుజాలు. కోణాలు. సమం – విషమం. అల్పం – అధికం. ఇవే ఆకర్షణీయాలు.

డా. శ్యాం కథారచనలో జీవితపు కేంద్ర బిందువు నుండి వ్యష్టి సమిష్టిల అనుభవ పరిధి బిందువులతో ఏర్పడ్డ జ్యాలు – కార్డ్స్ (Chord ), ఆకర్షక కోణాలు, భుజాలు, లఘు, గురు ఛాపాలు గోచరిస్తాయి. పాఠకులు తమ అనుభవ పరిధిలోని ఆయా విషయాలను తాము ఇదివరకు గమనించీ గమనించని, అవగాహనకి వచ్చీరాని వాటిని తెలుసుకుని ఒక దగ్గర అవును కదా అనుకుంటే మరి ఒక దగ్గర తమలోని తమకు తెలియని 'తమని' తెలుసుకున్నప్పుడు వారికి సంతోషంతో కూడిన ఆశ్చర్యం కలుగుతుంది. సరదాగా రచయితతోపాటు వ్యష్టి సమిష్టిల యాత్ర అబ్బురపడుతూ చేస్తారు. రచయిత Chord (శృతి)తో తమ Chord (శృతి)ని మేళవించుకుని వినిపించని సన్నాయి పాటల సంగీతంలోని మాధుర్యంతో (వినిపించే సంగీతం కన్నా అధికమైనదానితో) పరవశ మవుతారు. అయితే ఈ పాఠకులు భాషాసాహిత్యాలు (తెలుగు, ఇంగ్లీషు, హిందీ) సంగీతం – సినీ సంగతం (తెలుగు, హిందీ) సాంస్కృతిక విశేషాలతోపాటు మేధోపరమైన ఆలోచన కాస్తయినా ఉన్నవారు అవాలి. డా.శ్యాం ఆలోచనా, అనుభూతుల స్థాయికి చెందిన పాఠకులు అయినట్లయితే అంతకన్నా ఆస్వాదనకి అవసరమైనదేముంది !!

శ్యాం కథల్లో కథ నడుస్తున్నంత మేరా అడుగడుగునా కథకుడి reflective mood కదులుతూనే ఉంటుంది. ఈ reflective mood వల్ల లంకెలు లంకెలుగా లింకులతో refrains! వీటి సంబంధం మళ్లా భాషతో, సాహిత్యంతో, సినీ సంగీతంతో references – దీర్ఘాలోచనలోని లోతైన తలపులు reflective mood వల్ల వక్రగతి కిరణ

ప్రసారంతో సత్యం దీప్తివంతంగా వెల్లడవుతూ ఎదటికి వస్తుంది. జిగేల్మనిపించేవి, తళుక్కుమనిపించేవి, పెదిమల మీదకి వచ్చీ రాని సన్నని చిన్న నవ్వు తెప్పించేవి. – చమక్కులు – కథకుడు శ్యాం ఎవరో పట్టి ఇవ్వడానికి 'ఆలోచనల ట్రెయిన్‌లో ......' కథ ఒక్కటీ చదివితే చాలు మిగిలిన కథలు వాటికవే విచ్చుకుంటాయి.

ఈ రకమైన, refresh రచన డా.శ్యాంకి ఎలా సాధ్యమయిందీ? అదీ ఆయన మెడికోగా పిన్నవయస్సులో (70, 80ల్లో) – చదువుకుంటున్న రోజుల్లో !!

ఢిల్లీ శర్మగారు – అవును – మేం ఆయనని అలాగే పిల్చేవాళ్లం – విజయనగరం వారే – ఢిల్లీ ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగం. మధ్యమధ్య విజయనగరం వచ్చేవారు. దొరటోపితో మా ఇంటికి వచ్చే మొదటి వ్యక్తి ఆచార్య రోణంకి అప్పలస్వామిగారు. అయితే రెండోవ్యక్తి ఢిల్లీ శర్మగారు. అదే చిర్రావూరి సర్వేశ్వర శర్మగారు. రోణంకివారి లాగానే ఈయనా చేత్తో పుస్తకంతోనే మా ఇంటికి వచ్చేవారు. ఈయనకి పుస్తకం కేవలం హస్తభూషణం కాదు. ఆరోప్రాణం. ఇంగ్లీషు, తెలుగు భాషల్లోని ఉత్తమ సాహిత్య గ్రంథాలనే కాదు – సినీ సంగీతపు రికార్డులకి రికార్డులు కొనుక్కోకుండా ఉండడం ఆయనకి చేతనయ్యేది కాదు. రోణంకి వారితో, చాసోతో గంటలు గంటలు విలువైన బాతాఖానీ చేసేవారు.

డా. శ్యాం ఆ ఢిల్లీ శర్మగారి కొడుకు. తన చిన్నప్పటి నేపథ్యం – తండ్రీ – రోణంకీ – చాసోలాంటి వారి మాటలు – వాదనలు – ఇంటి నిండా ఉన్న ఉత్తమ పుస్తక ప్రపంచం – వీటన్నిటికితోడు పుట్టుకతో వచ్చిన పదునైన బద్ధి. గొప్ప ధారణశక్తితో రిఫ్లెక్టివ్ థాట్ (reflective thought) కి పునాది పడింది. ఆర్ద్రత ఆలంబన అయింది. భావుకత కలం పట్టమంది.

ఆ పునాది వల్ల ఈ కథల్లో పాత్రపరంగా ఉన్న కథనం కూడా 'నేను'గానే ఉంటూ ఆ నేను – రిఫ్లెక్టివ్ థాట్, కథకుడి థాట్‌గానే అయింది. ఒక ఆరు కథల పేర్లు 'కథ' గానే పెట్టడమూ (ఇది మా కథ, హంతకుడి కథ, నత్తివాడి కథ, కథకుడి కథ, సాహిత్యం కథ, డామిట్ కథ) కనపడుతుంది. మెడికోగా వైద్యం, ఆస్పత్రి, రోగుల నేపథ్యంతో అల్లిన కథలు తక్కువే!! మరోసారి మరోసారి చదవాలనిపించే కథలు – గీతలు, – సన్నాయి పాట –, ముక్కుపుడుక – సరాగమాల, – వారిజాక్షులందు – వేయబోవని తలుపు – ఇదీ మా కథ. వ్యష్టి – సమిష్టి మరింత లక్షణంగా ఇంపూ, సొంపూ పెంపొందించుకోవాలన్న ఆకాంక్ష కథల్లో అడుగడుగునా కనపడుతుంది. పాఠకుల్లో ఆ ఆకాంక్షని కలిగిస్తుంది.

అదీ – అదే – ప్రయోజన సిద్ధి.

తెరిపి చేసుకుని విరివిగా రాయవలసిన కాలాన్ని ఒడిసి పట్టుకోమని కోరుతూ అభినందనలు అందిస్తున్నాను.

**– చాగంటి తులసి**

# చిన్న నా మాట

**శ్యాం** రాసిన ఈ కథలని ప్రచురించబడిన ప్రక్రియలో నేను కూడా ఓ చిన్న భాగం పంచుకోగలగడం నా అదృష్టం. చెల్లాచెదరైన కాగితాల్లా శ్యాం రాసిన కథలు ఎన్నిచోట్లా ప్రచురించబడ్డా అన్నీ అయినా, కనీసం కొన్ని అయినా ఒక పుస్తక రూపం చూడలేదు ఇన్ని ఏళ్ళై! రెండు మూడేళ్ళ క్రితం కొంతమంది సహృదయులు చేసిన ప్రయత్నం ఏ కారణాలవల్లో పూర్తి కాలేదు.

శ్యాం అమెరికా రావడం, సాహిత్యం ఆరో ప్రాణమైన చిట్టెన్ రాజుగారితో నాకు ఏర్పడ్డ పరిచయం స్నేహంగా మారడం ఎంత కాకతాళీయమో నాకు తెలీదు. రాజుగారిని ఒక రోజు, “మెడికో శ్యాం కథలకి ఒక పుస్తక రూపం తేగలమా?” అని అడగడం నేనే ఆలస్యం చేశానేమో!

ఆయన కథలని చదవడం, వంగూరి ఫౌండేషన్ ద్వారా, ‘రచన’ శాయిగారి తోడ్పాటుతో పుస్తకం ప్రచురించడానికి ఏర్పాటు చేయడం, చకచకా జరిగిపోయాయి. ఈ యిద్దరు సహృదయులూ, సాహిత్యాభిమానులూ శ్యాం అంటే అభిమానం ఉన్న వాళ్ళు, ఈ పుస్తకం వెలికిరావడానికి మూలవిరాట్టులు. ఇద్దరికీ నా హృదయ పూర్వక కృతజ్ఞతలు!

శ్యాం నాకు చిన్ననాటి స్నేహితుడు. ఎనిమిదో తరగతి నించీ కలసి చదువు కున్నాం. అందరం ఎనిమిదో క్లాసులో ఉంటే తను మాత్రం పదకొండు, పన్నెండు క్లాసుల వాళ్ళతో స్నేహం చేయడం, వాళ్ళ పుస్తకాలు తెచ్చి చదవడం చేసేవాడు. శ్యామ్ ఒక చైల్డ్ ప్రాడిజీ. శ్యాంకి సరితూగే మేధాశక్తి చాలా తక్కువమందిలోనే చూడగలం. తనది ఫొటోగ్రాఫిక్ మెమరీ. ఎన్ని సంవత్సరాల క్రితం సంఘటన అయినా, సంభాషణలతో సహా పూసగుచ్చినట్లు చెప్పగలిగే ధారణ కలవాడు. తను చదివిన ఏ పుస్తకం గురించి అయినా అంతే! అదే కాదు – ఒక బిందువు చుట్టూ

మూడు వందల అరవై డిగ్రీలు ఒక్కసారిగా చూడగల అతి కొద్దిమందిలో ఒకడు.

సాహిత్యం అతని ఊపిరి. మాటలు వచ్చీరాని వయసులో కూడా ఒక రెస్టారెంటులో కూర్చొని ఆలస్యమయిన ఆమ్లెట్ గురించి తన కొచ్చిన మాటలతో *'ఆమ్లెట్ యాం లేట్ అంటోంది'* అని అన్నాడట. అలా మాటలతో ఆడుకోవడం చిన్నప్పటినించే అలవాటయింది. హైస్కూలులో ఉన్నప్పటి నించీ కూడా, కనిపించిన పుస్తకాలని చదవడం, విజయనగరంలో అప్పటికే పెద్ద రచయితలయిన వారితో పరిచయం – అంతేకాదు, తన రచనలను దీటుగా చర్చించడం చేసేవాడు. శ్యాం తండ్రి సి. ఎస్. శర్మగారు కూడా సాహిత్యమన్నా, సాహితీవేత్తలన్నా గౌరవమున్న మనిషి. ఎంతో చదువుకున్న వారు, ఎందరో సాహితీవేత్తలతో స్నేహం ఉండేదాయనకి. ఆయన ప్రోత్సాహం, విజయనగరం వాతావరణం, తన స్వంత ఉత్సాహం – అన్నిటితో కలిసి ఇటు తెలుగుతో పాటు, అటు హిందీ, ఇంగ్లీషు సాహిత్యపు లోతుల్ని చూడ గలిగాడు శ్యాం. మేము ఇంటర్ మొదటి సంవత్సరంలో ఉన్నప్పుడు బంగ్లాదేశ్ యుద్ధం వచ్చింది. అప్పుడు శ్యాం రాశాడు *'నియంత్రుత్వ బాహువుల్లో, నిరంకుశపు కోరలలో'* నలిగిపోయే బంగ్లదేష్ అభాగ్యుల గుండె కోతల్ని, ఆ గుండెలలోని అలజడి నించి పుట్టిన ఆవేశం *'నీళ్ళలోంచి పుట్టిన నిప్పులా', 'గాలిలోంచి పుట్టిన వేడిలా'* చెబుతూ, యాహ్యాఖాన్ *'అసహ్యాఖాన్'* అని కసితో, కోపంతో ఒక చిన్న కవితలో తన భావాన్ని ఎంతో స్పష్టంగా, పదునైన మాటలతోను, ఎంతో ఆవేశంతోనూ వ్యక్తీక రించాడు. నా మనసులో ఆ కవిత ఈ రోజుకీ రింగు మంటూంటుంది. అది మా కాలేజి మాగజీనులో అచ్చయింది – డెబ్భై ఒకటిలో అనుకుంటాను. తరవాత ఎక్కువ కవితలు రాసినట్లుగా నాకు తెలీదు.

సాహిత్యమే కాదు, తను ముట్టుకున్న ఏ విషయంలోనైనా, అతను ఒక నడు స్తున్న ఎన్ సైక్లోపీడియా. ఈ గత నలభై ఏళ్ళలో అతను రాసిన రచనలు, ముద్రింప బడిన కథలు ఒక పుస్తకరూపం చూడబడకపోవడానికి తనే కారణమనిపిస్తుంది నాకు. తన ఆలోచనల ట్రైన్ వేగానికి బ్రేకు వెయ్యలేడు శ్యాం. తను సృష్టించిన సాహిత్యానికి ఒక పుస్తకరూపం ఇవ్వడంలో ఉన్న కమర్షియల్ ఇంప్లికేషన్స్ జీవితం పట్లా, సాహిత్యం పట్లా ఉన్న సిన్సియారిటీకి అడ్డుగోడలయ్యాయి. ఇన్నేళ్ళతరవాత నైనా ఈ కథలు ఒక పుస్తకరూపంగా ప్రచురించబడడం, ఆ ప్రయత్నంలో ఈ చిన్ని నేను ఒక లింకు కాగలగడం నాకు సంతృప్తిని కలిగిస్తోంది.

**– *శాయి రాచకొండ***

# షామ్యానా

ఏమీ రాయాలని లేదు. రాయమని ఒత్తిడి. రాయడం అవసరం అని అభిప్రాయం.

Flamboyant గా వుండలేను.

Modest గా వుందామంటే, Don't be modest. you are not so great! అన్పిస్తుంది.

అందుకే ఎవరెవరో ఏమేమి అన్నదీ – అప్పుడు నేనేమన్నదీ, అనుకున్నదీ రాద్దామని ప్రయత్నం.

నేనెప్పుడూ రాసింతర్వాతా, అచ్చైంతర్వాతా ఎవర్నీ ఏ ప్రముఖుణ్ణీ అభిప్రాయం అడగలేదు.

అది ఒక విధంగా మంచో చెడో నాకు తెలీదుగాని కొంతమందికి నచ్చకపోవడం నాకు స్పష్టంగా తెలుసు.

ఒకాయన, 'నువ్వడగలేదు గాని, నీ ఫలానా రచన నేను చదివాను. బావుంది' అన్నాడు.

'మరి మీరే కొన్నేళ్ళ క్రితం వేరే అభిప్రాయం వెలిబుచ్చారు' అన్నాను.

'ఏమన్నాను?' అన్నాడాయన

చెప్పాను.

ఆయన నవ్వి, 'నువ్వు నువ్వు అనుకున్నట్టే రాయడానికి ప్రత్నిస్తావు. అందుకే పైకి వచ్చావు' అన్నాడు.

ఆయనే మరోసారి, 'నువ్వు ప్రిజుడిస్‌డ్‌వి. నీ రచనల్లో నీ ప్రిజుడిసెస్ స్పష్టంగా కన్పిస్తున్నాయి' అన్నాడు.

"ప్రిజుడిసెస్ లేక కన్విక్షన్స్ లేక రాయలేనేమో. రేపు నా కథల సంపుటి వేసినపుడు, దానికి 'మై ప్రిజుడిసెస్' అని పేరు బెట్టి 'Some I could overcome ; others yet to overcome' అని ముందు పేజీలో రాస్తానులెండి" అన్నాను.

ఒకసారి ఒకాయన, 'నువ్వేది రాసినా ఒకేలా వుంటుంది. నువ్వే కన్పిస్తావ్' అన్నాడు.

అదిగో అప్పుడు అన్నాను – 'ఇది ష్యామ్ 'షామ్యానా'. ఈ షామ్యానా (షామియానా) క్రిందికి కావాల్సిన వాళ్ళూ రావల్సిన వాళ్ళూ రావొచ్చు' అనీ

'నువ్వెందుకు తెలుగు కథల్లో ఇంగ్లీషూ, హిందీ ఇష్టమొచ్చినట్టు నింపేస్తావ్?' అన్నవాళ్ళూ వున్నారు.

నా సమాధానం ఒకటే!

నిత్యజీవితంలో – నేనెరిగిన జీవితంలో ఇలా మాట్లాడేవాళ్ళూ వున్నారు. రకరకాల

భాషలు రోజు రోజుకీ తయారవుతున్నాయి. అలాగే భాష రోజురోజుకీ పాడైపోతోందనే బాధ కూడ.

బాధకీ, భేదానికీ భేదం తెలియక బాధపడేవారి సంఖ్యపెరిగి పోతోందని బాధపడడం. బోధపడిందా?!

నేను మూడు భాషల్లో (ఒక్కొక్క అక్షరం ఒక భాషలో) సంతకం చేసిన రోజులున్నాయి – త్రిభాషా పథకాన్ని పాఠిస్తూ.

నా రచనలని డిఫెండ్ చేసుకుంటూ వుండాలనే ధోరణి నా కప్పుడూ లేదు. ఇప్పుడూ లేదు.

*రచనలో సారం*
*రవంత వున్నా*
*నిలుస్తుంది కలకాలం*
*విడుస్తుంది కాలం గేలం*
*వచన రచన*
*రచన వచన*
*కైత రాత లేవైనా*
*నవలైనా*
*కవితైనా*
*అది కాదు ప్రధానం*
*రచన గొప్పతనం*
*రచయిత శక్తి పై ఆధారపడినంతగా*
*రాస్తున్న విషయం పై ఆధారపడదు.*

ఎవరి అభిప్రాయాలు వారివి. అందరికీ అన్ని అభిప్రాయాలూ, అన్ని సమయాల్లోనూ సరిగా వుండనక్కర్లేదు. సబ్జెక్టివ్‌గా వుండే ఇలాంటి విషయాల్లో కొంతవరకే ఆబ్జెక్టివ్‌గా వుండగలమేమో!

నా గురించీ, నా రచనల గురించీ, నా అభిప్రాయాల గురించీ విడిగా ఏదైనా అనే అవసరమే లేదేమో! ఆయా రచనలలోనే ఆయా అభిప్రాయాలున్నాయేమో అన్పిస్తుంది.

మనం రకరకాల పాత్రల ద్వారా, పరిస్థితుల ద్వారా మనని మనం మనలోంచి చూసుకుంటామేమో అంటే అస్పష్టంగా వుంటుందేమో!

కవిత్వానికీ, వచన రచనకీ. కథకీ. కమామీషుకీ, కథనకుతూహలానికీ గల తేడాలని నేను అంతగా పాటించలేదేమో! కొందరి గొప్పవారి వచన రచనలలో వున్న కవిత్వం చాలా గొప్పదిగానూ, కొందరి పేలవమైన కవిత్వం ప్రోజైక్‌గానూ కన్పిస్తుంది.

కథలెలా వుండొచ్చో, వుండాలో నా రేడియో ప్రసంగం 'కథలు రాయడం ఎలా?'లో చెప్పడానికి ప్రయత్నించేను (5 అక్టోబర్, 1978). దాన్ని ఆంధ్రజ్యోతి దినపత్రిక ఆదివారం (1979 నవంబరు) ఎడిషన్లో వేశారు నండూరి రామమోహన్‌రావుగారు కొద్ది మార్పులతో. ఇవాళ అది అలభ్యం.

కాని ఆఖరి వాక్యాలు గుర్తున్నాయి.

'అయితే కథలు రాయడం ఎలా?'

'ఎలా బడితే అలా !'

కథలు పెన్‌లో పోర్‌ట్రెయిట్స్. జీవిత దృశ్యాలు.

కథా, కమామీషు, ఫారం (form) వగైరాల మీద నాకున్న అభిప్రాయాల వల్లే కొన్ని రచనలు ఇందులో వున్నాయి. అవి కథలు కావని కొందరి అభిప్రాయం. కావచ్చును.

అన్ని రచనలూ చివరికి ఏమైంది అని చదవమేమో! కొన్ని ఏమిటి రాసేరని చదివితే కొన్ని ఎలా రాసేరని చదువుతామేమో!

*'చదివిందే చదివిందే చదివిందే చదవడం*
*ఎప్పుడూ ఇష్టం కొందరికి*
*ఆ ఇష్టంలో వాళ్ల గొప్పదనం !*
*చెప్పిందే చెప్పిందే చెప్పిందే చెప్పడం*
*ఎప్పుడూ ఇష్టం కొందరికి*
*ఆ చెప్పడంలో వుండరాదు చప్పదనం!*
*రచన చూడు.*
*రచయితను చూడకు!'*

నేను రాసిన కథలలో చిన్నవి, అతి చిన్నవీ. మరీ చిన్నవీ కూడా వున్నాయి.

ఒకే ఒక వాక్యం వున్నవి 'తరుణ' మాస పత్రికలో వచ్చేయి.

'దొరతనం' అనే పేర్తో నేను రాసినది : దొరకీ దొరసానికీ తగవు. ఆ తుఫాన్లో దొరటోపీ వేసుకు వెళిపోతాడు వెనక్కి వచ్చి టోపీ ఇంట్లోకి విసుర్తాడు. టోపీ రావడం, దొర పోవడం, టోపీ రావడం, దొర పోవడం, టోపీ రావడం, దొర పోవడం, టోపీ రావడం ఆగడం. దొర ఇంట్లోకి పోవడం.

ఇదే మరో షేపులో, మరో రూపంలో 'కవిగారి కళత్రం' పేర్తో తరువాత వచ్చిందేమో అన్పిస్తోంది ఇప్పుడాలోచిస్తూ వుంటే. 'ఒకానొక వారపత్రిక కథల పోటీలో ఈ కథని (గ్రీటింగ్ కార్డ్) రెండవ బహుమతి రికమెండ్ చేసేను. పాఠకులకీ కథ అర్థం కాదు అనే కారణం వలన సంపాదక మహాశయుడు ఒప్పుకోలేదనీ. చివరకు కాంప్రమైజుగా కన్సొలేషన్ బహుమతి అంగీకరించబడిందని. ఒక మంచి కథకి నేను చెయ్యగలిగింది ఇంతే. జడ్జిగా

నేనిది రాయకూడదు. కాని రాయకుండా వుండలేక రాసేను. వెంటనే చింపెయ్యండి' అని రాసేరు ఒకాయన. నిజానికి ఆ కథకి కన్సొలేషన్ ప్రైజు కూడ ఇవ్వక సాధారణ ప్రచురణకి స్వీకరించేరు. చాలా రోజుల తర్వాత, 'సరిగ్గా ఇలాటిదే ఒక యూరోపియన్ కథా చదివేను నేను' అన్నాడు ఢిల్లీలో ఒకాయన.

ఒక పేరున్న మాసపత్రికకి ఇంకా పేరున్న చాలా మంచిమనిషి అయిన ఒకానొక సంపాదకుడి అభిప్రాయం – 'మీ కథలు సాధారణ పాఠకుడికి అర్థం అవడం కష్టం. అందుకే ఈ కథ (నత్తివాడి కథ) మేం ప్రచురించలేదు' అన్నాడాయన.

తరువాత ఆ కథ మరో పేరున్న పత్రికలో ప్రచురితం.

ఎంత గొప్ప రైటరుకైనా ఎంత పేరున్న పత్రికకైనా సెక్టోరియల్ రీడర్‌షిప్ మాత్రమే వుంటుంది. 100% readership పాజిబుల్ కాదు. నాకున్న చిన్న సెక్టొరియల్ రీడర్‌షిప్ నాకు చాలు. పాఠకులని అండర్ ఎస్టిమేట్ చెయ్యకూడదేమో అని అప్పట్లో నా వ్యూ.

ఈ కథ ఇంత సీరియస్‌గా చెప్పడం అవసరమా అని కథలు రాయాలనే తహతహ కలిగుండీ తను రాయలేనని భావించే ఒక ప్రొఫెసర్‌గారి ప్రశ్న.

నేను రాద్దామనుకుని అన్నివిధాలా పూర్తిగా ఆలోచించి కూడా రాయని కథ "సాహిత్య డిటెక్టివ్ కథ". నిజానికి నా చాలా కథలు సాహిత్య డిటెక్టివ్ కథలేమో! ఎందుకంటే ఆ సాహిత్య డిటెక్టివ్‌ని నేనే కనుక.

ఇలా చెప్పుకుంటూ పోతే ఇది చాలా పెద్ద కథ అయే అవకాశం వుంది.

ముందు మాటలు రాసిన శ్రీ మునిపల్లె రాజుగారు, కథల కాలాన్ని సూచించమని సూచించారు. నా రచనలన్నీ 1972/73 కీ 1979 కీ మధ్యకాలంలో రాసినవే! 80ల తర్వాత (81-82) రాసినవి 'ఐసీసీయూ' 'ఇలాక్కాదు' (ఇందులో లేదు) మాత్రమే!

'ఎందుకు?' అనే పేర్తో రాయమంటే రాయవలసింది ఎందుకు రాసేనని మాత్రమే కాదు. ఎందుకు రాయడం లేదనికూడ. కలంలో ఇంకు ఇంకింది అని చెప్పినా, ఎందుకు రాయాలో తెలియక పోవడం వలనేనేమో అన్పిస్తుంది.

అర్థాపేక్ష, కీర్తికాంక్షలు బహుశా ముందుకు నడిపిస్తాయేమో!

అర్థంకాని కనపడని 'ప్రయోజనం' వలన కలిగిన అనాసక్తత కూడా కారణమేమో!

ఇది ఎవరి గురించి ఎవరన్నా నా గురించేనేమో అని నాకు అన్పిస్తూ వుంటుంది:

It is hard to find a life so rich in promise and so poor in perfomance. So full of aspiration and so little of achievement!

ఇది కూడా ఒక కారణమేమో!

అయితే మళ్ళీ రాస్తానా? ఏమో .... మళ్ళీ మరోసారి .... ఏమో....

– మెడికో శ్యామ్

# కథాక్రమం


- ఎలక్టెడ్ థాట్స్ ........ 21
- ఇదీ మా కథ ........ 23
- తేడా ........ 30
- కవిగారి కళత్రం ........ 31
- ఆలోచనల ట్రెయిన్‌లో... ........ 38
- గీతలు ........ 41
- వేయబోవని తలుపు ........ 50
- విప్పని హృదయం ........ 59
- వారిజాక్షులందు ........ 65
- సన్నాయి పాట ........ 73
- సరాగమాల ........ 80

❖ హంతకుడి కథ ........................................................ 87

❖ ముక్కుపుడక ........................................................ 95

14. కాఫీ ........................................................ 105

❖ క్రేన్ ........................................................ 111

❖ గ్రీటింగ్ కార్డ్ ........................................................ 113

❖ నత్తివాడి కథ ........................................................ 121

❖ కథకుడి కథ ........................................................ 128

❖ లీవిట్ ........................................................ 130

❖ ట్రాన్సిస్టర్ ........................................................ 134

❖ చదవడమా మానడమా........................................................ 137

❖ ఐ సీ సీ యూ ........................................................ 140

❖. వెండితెర వెనక ........................................................ 150

❖ సాహిత్యం కథ........................................................ 156

❖ డొరీ హౌ మచ్........................................................ 168

❖ డామిట్ కథ ........................................................ 179

❖ వెన్నెల సోన ........................................................ 180

# ఎలక్టెడ్ థాట్స్

కలెక్షను లేని సినిమా వెళ్లిపోయినట్టు దిగిన ఎలక్షన్లు గుప్పు గుప్పుమని వదుల్తున్న సిగరెట్ పొగల మేఘాలలా దట్టంగా వ్యాపించి ఏ వైపున చూసినా ఆ కేకలే!

ఆ వేళ స్కేర్‌క్రోలు కూడా పద్మినీ జాతులే.

ఆ వేళ నత్తికి కూడ తొడ చెక్కలవుతుంది.

ఆ వేళ చిరునవ్వుల నవ్వుల వాల్యూమ్ ఇన్‌ఫినిటీ సీసీలా? ఆ వేళ నిట్టూర్పుల బరువెన్ని గ్రా.లు., డియర్?

సిగరెట్ల పొగలు. సౌరభాలు. సువాసనలు. కాదంటారా? ఛీ, కంపులు!

ఆ వేళ జాకెట్‌పై లాకెట్‌పై రాకెట్ కింద లాకెట్ కింద జాకెట్...

ఆ వేళ పోకెట్‌లో దాచుకున్న చిరునవ్వుల దొంతరల తొందరలు...

ఆ వేళ టాక్సీలో బాక్సీట్లో ఓటేసే కోకిలలు!

ఆ వేళ వేలకొలది 'ఎక్స్క్యూజ్‌మీ సారీలు'. వేల కొలది థాంక్యూలు. తమ గిరాకీకి తామే నవ్వుకున్న మాటలు! "ప్లీజ్ ప్లీజ్ నంబర్ ఎంత, డియర్?"

"మీకు ఓటు కావాలంటే మాకు - కావాలంతే?"

"మీరు గెలవాలంటే మాకు- కావాలంతే!"- వంటి బస్తీ జబర్‌దస్తీ దమాయింపులు.

"భాయీ! భాయీ! ఇలారా! వీడు మనవాడు. మనగలవాడు. గురిగలవాడు సిరిగలవాడు"లు –

"అచ్ఛా! వాడుత్తలుచ్ఛా! చూసుకో భయ్యా–"

ఎక్స్క్యూజ్‌మీ, మీ ఓటు –కే వెయ్యండ'నే కోకిల కంఠాలు. అనవసర కిలకిల రవాలు. డిటో మాట డిటోగా అనే నవ్వుతున్న కళ్లు. క్రీం బిస్కట్స్ తిన్న నోళ్ళు చేసే జపం. జపిస్తున్న మంత్రం. మంత్రిస్తున్న మెజీషియన్స్!

'గాలిలో ఎగురుతున్న రంగు కాగితాలు మన జీవితాలు'– అను బైరాగులు సైతం మైమరచే వాతావరణం.

"కాఫీ తాగుదామా?"

"ఐస్‌క్రీం తిందామా?"

"ఇవాళ పిచ్చగా ఎంజాయ్ చేసాను గురో"

"కలర్ బ్లైండ్‌నెస్ వచ్చేసిందనుకో."

"డోన్ట్ ఫర్‌గెట్..."

"ప్లీజ్ కాస్ట్ యువర్..."

"థింక్ బిఫోర్ యూ..."

"శామ్‌కో సినేమా జాతే హైం–"

"అచ్ఛా సీయూ."

– లాంటి మాటల మూటల రివర్బరేషన్ం.

డియర్ లిటరేచర్! ఇది మినియేచర్ మాత్రమే డియర్!

"వన్ మిసెస్ ది కిస్ ది అదర్ కిసెస్ ది మిస్".

"దిల్లీ కా లడ్డూ డియర్ ! జో ఖాయ్ సో పచతాయ్. జో నఖాయ్ వో భీ పచతాయ్!"

– వంటి విసురులు.

రంగుల రాయి డియర్ ఆ రోజు దృశ్యం.

రంగుల రాట్నమెక్కడమే ఆ రోజు నడవడం.

✪

*(మరచిపోలేని మరచిపోదామన్నన్ మరపునకు రాని ఎలెక్షన్ల రోజున పానగల్ బిల్డింగ్స్ ముందరి దృశ్యం. ఆ దృశ్యానికిది పెన్‌తో ఫోటోగ్రాఫ్. – రచయిత)*

# ఇదీ మా కథ

## నాన్న :

నిన్న కాదు మొన్న, మొన్న కాదు నిన్నే. నిన్నా మొన్నా అన్నట్టుగా వుంది నా కాలేజీ చదువు. అప్పుడే ఎన్నేళ్ళయిందీ?! ఇరవయ్యా? కాదు పాతికే! దినాల్లా వుంది ఏళ్ళే గడిచాయి. మొన్ననే లీలావతికి ప్రేమలేఖ రాసినట్టూ, ప్రభావతికి ప్రజెంటేషన్ చేసినట్టూ వుంది. అప్పుడే పాతికేళ్ళు గడిచాయా? పెద్దవాణ్ణి కాలేదు. చిన్నవాడిగా మనలేను. చిన్నవాళ్ళు రానీరు. పెద్దవాళ్ళను చేరలేను. మరేదీ తెరువు? బతుకెందుకింత బరువు?

"హాలికులైన నేమి?" అన్నాడు కవి. "ఆల్కహాలికులైన నేమి?" అన్నాడు ఆధునిక కవి. విన్నాడు భవదీయుడు.

"పొగ తాగనివాడు దున్నపోతై పుట్టున్" ఎంత మంచి పద్యం! పదేపదే వల్లె వేసేవాడు తను రెడీ రెకనర్‌లా. ఎవడైనా ఏదైనా అనడం భయం! అప్పుచెప్పేవాడు చౌడప్ప శతకాలు.

ఎలా చెప్పడం? పెద్దవాడికి "తాగవద్దని". "తాగితే తప్పేముందీ?" అంటాడు వాడు మోడరన్ స్టయిల్లో. పొగ తాగరాదనెలా వివరించడం? రెండవ వాడికి. "సిగరెట్టు తాగినవాడు షివుడి కొడుకు" అని చదువుతున్నాడు వాడు మొన్న.

మూడోవాడి క్లాసు పుస్తకం మధ్య పేజీల్లో అసల్సిసలైన సెక్సు పుస్తకం పెద్దలకు మాత్రమే!

ఎలా వచ్చింది? వస్తే వచ్చింది. తన కళ్ళెదుటే ఎందుకు పడాలి? పడిందిబో పదే పదే ఎందుకు గుర్తురావాలి? ఔను. ఎందుకు గుర్తురావాలి?

లేదు. రాలేదు. అదే. దాన్నుంచే గుర్తొస్తోంది. ఉదయం. ప్రభాత సమయం. గుమ్మంలో కూర్చుని పళ్ళు తోముకుంటూ ప్రధార కన్యల-పాలు నీళ్లూ మోసే మోటు బ్యూటీల సొంపూ సొగసూ కళ్ళతోనే నింపుకుంటూ కళ్ళు నులుముకుంటూ వుంటే, వంట్లో రాగితీగెల మీంచి కరెంటు పాకినట్టు పాకుతూంటే మొదలుపెడుతుంది.

రాత్రి "ఆరిపేయవే దీపమూ" అందామంటే వింటుందా? ష్? ష్టటప్ ఆపవే అని మోటుగా లాగే దాకా.

ఔను అందుకే గుర్తొచ్చింది – అందుకే.

ఉదయం టౌన్‌హాల్ టర్నింగులో రిక్షా తిరుగుతూంటే చూశా ఒక సుమసుందరి. సునందిని. మహా టైట్ ఫెలోలా కన్పించింది. "ఎవరైనా వింటే నవ్విపోతారంటావా?" ఆశ్చర్యం ఏముందీ? నా మట్టుకు నాకు నేనింకా పెద్దవాణ్ణనిపించదు.

నా వయసువాళ్ళు హాయిగా కార్లలో  బార్లకి ... కార్లు లేవుగాని లేకుంటే తనూ!

“భార్యా రూపవతీ శత్రూ” అన్నారు. తనకు శత్రువుల్లేరు. అదృష్టమే.

మొన్న ఆఫీసులో ఓ ఎక్స్క్యూజ్‌మీ సన్నుతాంగి తన నరాల్ని తెంపేసింది తన పన్చేసేదాకా!

ఇవాళ ఉదయం రొండోది గోల. “నోట్సు ఏదో కొనాలని”

ఓన్లీ ఒన్ టెన్ రూపీ సార్ లెఫ్ట్ ఫర్ దిస్ మంత్. “ఎవరికి ఎవరూ...?”

బాటిల్స్ కళ్ళ కెదురుగా కళ్ళ కింపుగా.

“తాగవోయ్ తాగవోయ్ తమిదీర నీవు”

“ఆగవోయ్ ఆగవోయ్ ఆంధ్ర యువకా!”

ఐ సెట్ ఫైర్ టు దిస్ టెన్ రూపీ నోట్.

“దిగిరాను దిగిరాను దివి నుండి భువికి”

నోట్స్, బాడీస్, లుంగీస్, లంగాస్, బియ్యం, పప్పూ, కూరా, పుల్సూ జానేదేవ్.

## అమ్మ :

ఎవర్ననేం లాభం? ఎవరి ఖర్మ వారనుభవించక  తప్పదు. ఏ జన్మలో  చేసుకున్నదో! అందరికీ అన్నీ ఇచ్చాడు అన్నట్టు. ముగ్గుర్ని కూర్చాడు ముండా దేవుడు అని వూరికే అన్నారా? పిసరంతైనా పుణ్యం చేసుకుంటే ఏ జన్మలోనైనా ఇలా వుంటుందా?

ఆ మొగమనిషికి ఇల్లూ వాకిలీ పట్టదు. తనేమో తన తాగడమేమో, తనూ తన స్నేహితులూ.

ఇక ఈ పిల్లలా! వీళ్ళు తన్నుద్ధరిస్తారని వీళ్ళని పోషిస్తోందా? కూర లేదు బజారికి పొండ్రా అని ఉదయం నించీ ఒఖ్ఖలా గొంతు చించుకొని అరుస్తూంటే ఒఖ్ఖడూ విని పించుకోడు. వంట చెరుకయిపోయింది. ఎన్నిసార్లెవర్నేమని లాభం? కాళ్ళూ చేతులూ పెట్టి వండాలి కావోఁసు. ఈ చెవితో విని ఆ చెవిలో నుంచి వదిలేసేవాళ్ళతో... చెవిటివాడి చెవిలో శంఖం... గుడ్డివాడి ముఖానికి అద్దం చూపించినా... చూపించకపోయినా ఒకటే.

బియ్యం ఇంక ఓ పూటకే వస్తాయి.

పప్పు వుప్పుతో తొమ్మిదో వస్తువుతో సహా అన్నీ అయిపోయాయి.

మార్నింగ్ షోకి వెళ్ళలేదని మూడోవాడి ఏడ్పుడు. సిగరెట్టు లేదని కాబోలు రెండవవాడి ఏడుపు. నాకు తెలీదనుకుంటున్నాడు కాబోలు వీడూ వీడి వేషాలూ. వీడి పైవాడు. వాడూ వాడి నటనలూ. ఆ మూడో వెధవ పొట్ట చీర్తే అక్షరం ముక్క లేదు గానీ... ముండలు కావల్సొచ్చారు వీళ్ళకి. ఇంతకీ వీళ్ళనేమని ప్రయోజనం...

పొడర్లేదని రెండోదాని ఏడ్పు – చెప్పదు. కాని మొగుడ్లేదని మొదటిదాని ఏడ్పు. ఏడ్పుకయినా ఒక అర్థం పర్థం వుండాలి. ఆర్చేవారూ తీర్చేవారూ వుంటేనే ఏడ్చినా

అలిగినా –

ఏవంర్రా ఎవరైనా కూరలు తెస్తారా తేరా? ఒక్కరూ పలకరు. హూం నేనే తెస్తాను. నేనున్నన్నాళ్ళు చేస్తాను. ఆ తరవాత అనుభవిస్తారు. "కలకంఠి కన్నుల కన్నీరొలికిన..."

పోవడానికైనా ఏదైనా వుండాలి కదా!

"తనువామెది సుందరం. మనసామెది సున్నితం" అన్నట్లుగా చూడమన్లేదు కానీ, అదీ ఒక మనిషి. ఉప్పూ కారం తినే పెరిగింది. తనకీ కోరికలూ, ఆశలూ వుంటాయని ... తీర్చక్కర్లేదు – కనీసం ఆలోచించే వారైనా లేరే ... "ఒక దోసెడు సానుభూతీ, ఒక బారెడు తీరుబాటూ" – అదీ కరువా?

ఆ దేవుడిలాంటి అభాగ్యజీవుల నెందుకు సృష్టిస్తాడో!? "సృష్టిలో తీయనిది చావేనోయీ, ఆడబతుకే మధురం" అన్నవాడెవడో – వురితీసినా పాపంలేదు వాణ్ణి.

పైసాకి ఠికాణా లేదు కాని వేషం ... పూటకి కూడులేదు. పృథివంతా మనదే అనే రకం. మింగడానికి ... మీసాలకి సంపెంగ నూనె.

చదువుకుని నాలుగు రాళ్ళార్జిద్దావనే వూహ ఏ కోశానా లేదు. సద్బుద్ధీ సచ్చింతా ఏ కోశానా కాగడాలు పెట్టి వెతికినా లేవు.

"అబ్బీ వంకాయలెలా?"

వంకాయ తిండట రెండోవాడు. ఫోజుకేం లోపం లేదు. షనుగుతూనే భోజనం మూను గులు మునుపట్లా భోజనాలెప్పట్లా.

"బాబ్బాబూ రూపాయి చేసుకో"

ఏ పాటూ లేకున్నా సాపాటుకు మాత్రం తయారు. బలాదూరని వూరంతా తిరిగి తిరిగి భోజనం వేళ్టికి మాత్రం గంట కొట్టినట్టే. అలానే చదువూ గంటకొట్టి గుంట వాయించింది.

ఆదాయం ఆరు, వ్యయం పదహారు. రాజపూజ్యం ఒకటీ, అవమానం ఆరూ. ఓహో ఏమి జాతకం! బతుకంతా ఇలానే సాగుతోంది. మా మావయ్య చూపించిన వాణ్ణెవణ్ణో పెళ్ళాడినా హాయిగా టింగురంగాని వుండేదాన్ని. ఇదిగో... మాయమాటలు చెప్పి అందరూ నా గొంతు కోశారు.

"బంగాళాదుంపలు అరకేజీ వెయ్యి"

ఓహో బంగారమ్మగారా? బహుకాలదర్శనం. విశేషం ఇవాళ సినిమా కెళ్తున్నారా?

దేనికి?

ఓహో నన్నూ రమ్మంటారా? చూద్దాం, రెండుకా సరిగ్గా. మంచిదే. వస్తా.

## అన్న :

గుమ్మంలో నిలబడ్డాం అనుకో – తొమ్మిది గంటల ప్రభాత శుభసమయంలో పాపలు

బళ్లకి బయల్దేరే వేళ. మా అమ్మ రేడియో విప్పుతుంది. యుద్ధవార్తల్లా భయంకర కంఠస్వరంలో పైగా రెండు చీంపోతులున్నాయి ఇంట్లో. వాటికి మరేం పన్లేదు. వెధవ కూతలు కూస్తూ ఇటూ అటూ తిరగడమే, అడ్డగాడిదల మల్లే గుమ్మంలో నిలబడ్డం. లేకపోతే అద్దంలో చూసుకుని పౌడర్లు మొత్తేయడం మొహాలకి.

ఓహో పక్కింటి వాళ్ళమ్మాయి ఎంత బాగా పాడుతోంది? ఇల్లు ఇరకటం ఆలి మర్కటం. గొప్ప కష్టంగా వుంది. ఇంకా నయం రెండోది లేదు. వాళ్ళు కొత్తగా దిగారా? గొంతే ఇంత బాగుంది. రూపమెలా వుంటుందో. ఈ పాట వింటూ వుంటే వసూ మెత్తని మత్తు కనుల చదవడానికి వీల్లేని వూహలు వినిపిస్తున్నాయ్ వసూ... వసూ.

రాజాగాడి రూం కందుకే పోతాను. ఇష్టం లేకపోయినా ఆడతాను పేక. ఎంత చక్కగా మెచ్చుకుంది నా "ప్రేమలేఖ". మొన్న రవిగాడిచ్చిన మందుపార్టీలో గ్లాసు నిండా వసూ రూపమే. మోహంతో, దాహంతో తాగేశాను పూర్తిగా. ఎంత తాగినా దాహం దాహమే. ఎప్పుడూ ఎవడో ఇస్తే లాగించడమే గాని ఇవ్వలేకపోతున్నామన్న ఫీలింగ్! మొన్న పచ్చని డ్రెస్సులో విచ్చిన మొగ్గలా వుంది. అంత అందమెలా సాధ్యం? ఆగలేకపోతున్నాడు తను. కాని కాని...

ఒకే ఒకసారి మాట్లాడింది తనతో ... అదీ.

"మీ కథ 'ప్రేమలేఖ' బాగుంది" అని.

కానీ తనకది నాకు నువ్వు రాసిన ప్రేమలేఖ బాగుందన్నట్టుగా విన్పించింది.

ఔను రాస్తే ప్రేమలేఖ?!

ఏమని రాయడం? ఎలా రాయడం తన పెండ్లయితే? ఈ మాట్లాడే భాగ్యం కూడా పోతుంది.

ఆ ముఖం కళ్లూ పెదవులూ కంఠం నడుమూ ఇంకా ఇంకా ఎంతసేపు చూసినా తనివి తీరదు. తీరదు తీరదు.

సన్నజాజి పందిరి మీంచి వీచిన సుగంధంలా వస్తూ ఎప్పుడూ ఎలా వుంటుందో కాని ... కాని ...

తను నాదవడం ఇంపాజిబుల్... "నో దేరీజ్ నో ఇంపాజిబుల్ ఇన్ మై డిక్షనరీ" అన్నాట్టెవడో. ఎవడో ఏవిఁటి నేనే! నేనే! నేనే!!!

"ఏంటి గురూ పెగ్గెక్కువయిందా?" పేల్తున్న వాడెవడో. రాస్కెల్ తన్దగ్గిరే గనక డబ్బుంటే తన్దగిలేద్దును వీళ్ళని. కాని కాని... వీళ్ళవసరం తనకి ఎంతైనా... ఎంతైనా...

తన B.A. పూర్తి కాదు. తనకుద్యోగం రాదు. వసూ చేతికి దొరకదు. చేతిలో పైసలాడవు. నాన్న ఇవ్వడు. కనబడడు. తనదీ ఒక బతుకేనా సందులో...

పదీ పరకా చెత్తాచెదారం దాంట్లో దీంట్లో రాసీ సంపాదిస్తే... అమ్మ కంటబడ్తే గుట

కాయి స్వాహా. చిక్కటి ... చిదిమిన పాల్గారు చెక్కుటద్దముల సుందరాంగుల బలిసిన దేహాల... సవారికిచ్చే జవరాండ్రే గతైపోతున్నారు తుదకి తనకి. ఈసారైనా వెళ్లొస్తుందా తమ ముంగిలికి? ఈసారైనా కరుణ కల్గుతుందా సంతోషానికి తనపై? ఈ మారైనా తన ఎడ్రెస్ తెలుస్తుందా 'శ్రీ'కి?

"శ్రీ అంటే సిరి. శ్రీ అంటే విషం" – ఏదైనా సరే!

**తమ్ముడు :**

మార్నింగ్‌షోకి వెళ్ళడం కుదర్లేదు. మాట్నీ కెళ్ళకపోతే ఎలా? బాస్ సినిమాకి ఫస్ట్‌డే వెళ్ళకుండా ఎలా? ఎలా? ఎలా? అందులోనూ ఈసారి బాస్ కొత్త నటితో నటిస్తున్నాడు. మహ బాగా నటిస్తాడు. కాదు. జీవిస్తాడు. సైడ్నుంచి న్యూ స్టార్ వ్యూస్ చూడొచ్చు. స్టిల్స్ మార్వలెస్. కాని ఎన్నిసార్లు చూస్తాడు. ఎవడైనా చూస్తే సిగ్గుచేటు. ఫాన్సు ఎసోసియేషన్ సెక్రటరీ మొదట్రోజున చూడకపోవడం అవ్వ ... స్టిల్సన్నిటిలోనూ ఈ తార అదర ... దానికోసవేఁ అంతా ఎగబడి చూస్తున్నారు. బాగా చూపిస్తోందిట. వుదయం చూసిన వాళ్ళన్నారు. చూడనివాళ్ళ జన్మ వేస్టుట. మరో అదనపు ఆకర్షణ ఏంటంటే ఫీమేల్ ఎగ్జిబిషన్స్‌కి ఈక్వల్‌గా మేల్ ఎగ్జిబిషన్. కాలేజీ కలరంతా తెగ ఎగబడ్తోందట. జనంలో మనం. ఒహో. విసురో, తగుల్కో, నలుపూ నొక్కూ. వారెవ్వా? కాని... ఎలా? ఎలా? "నా పేరూ రాజూ. జేబులో పైసా లేదూ" జూ జూ జూ...

ఎప్పుడూ ఎవడ్నెత్తినో చెయ్యి వెయ్యడమే. ఎవడికో హేండివ్వడమే, ఇవాళ ఎవరి కిద్దాం ఎవరి కిద్దాం... ఎవరైతేనేం ఎవరో ఒకరూ అదీ వాడూ...

**అక్క :**

సాయంత్రంవేళ గుమ్మంలో నిలబడ్తే కాళ్లు విరిచేస్తాననంటుందమ్మ. ఎందుకూ విరవడం. తన చిన్నప్పటి సంగతి మరచి ఎందుకూ అరవడం.

"కన్నె కాటుక కళ్ళే కోకిలమ్మ పెళ్ళే..." – కవులందరూ అదే సంగతి రాస్తారు.

ఇలా గుమ్మంలో నిలబడే, ఆరడుగుల ఆగంతకుడు ఆకర్షిస్తాడు ఆకర్షింపబడతాడు. వచ్చేవారం ఏమవుతుంది? శేఖర్ సుజాతా కల్సుకుంటారా? ఆనందేమవుతాడు? గోపాల్ రాణీని పెళ్ళిచేసుకుంటాడా? ఎదురింటి రాఘవరావ్ క్రాఫింగెంతో బాగుంటుంది!? విశాలమైన ఫాలభాగం అంటే ఏవిఁటో? ఎవర్నడగడం?

పుస్తకం చదువుతున్నంతసేపూ ప్రపంచాన్ని మర్చిపోయే తను అమ్మ కేకల్తో ఇవతలి ప్రపంచంలో పడి బైటపడ్డ చేపలా గిలాగిలా కొట్టుకుంటుంది. ఎందుకు తనకి ఆగని ఏడుపు వస్తుంది? ఎన్ని దినాలిలా పగలూ రేయీ? ఎవరి కోసం ఎదురు తెన్నులు?...

"ఎంత కాలం?" అని దీర్ఘం తీస్తోంది రేడియో.

తనకింక పెళ్ళి కాదు. అది తన మాట కాదు. తల్లి పదేపదే అనే మాట. పక్కింటి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=158**